# ఒడిశాలో బాలుడి కిడ్నాప్

## 24 గంటల్లో కేసు ఛేదించిన రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): ఒడిశాలో కిడ్నాపైన బాలుడి కేసును 24 గంటల్లో ఛేదించిన ఐటీ సెల్, ఎస్ఓటీ పోలీసులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు. ఒడిశాలోని కొమ్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాలుడి గతనెల 29న కిడ్నాప్ అయ్యాడు. నిందితులు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నట్లు గుర్తించిన ఒడిశా పోలీసులు గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్‌ను సంప్రదించారు. వెంటనే ఐటీసెల్‌తో పాటు భువనగిరి ఎస్ఓటీ, బొమ్మల రామారం పోలీసులను అప్రమత్తం చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు.. బాలుడిని కిడ్నాప్ చేసిన ఒడిశాకు చెందిన దుర్యోధన్ భర్ష్వి, పద్మిని మాజీ తూంకుంట గ్రామ పరిధిలో బ్రిక్స్ తయారు చేసే చోట షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించి, పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బాలుడిని సురక్షితంగా ఒడిశా పోలీసులకు అప్పగించారు. భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డితో పాటు సిబ్బందిని సీపీ అభినందించారు.



బాలుడిని ఒడిశా పోలీసులకు అప్పగిస్తున్న సీపీ సుధీర్‌బాబు, ఇతర అధికారులు





ప్రశంసా పత్రం అందజేస్తున్న వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, అడిషనల్ డీసీపీ హనుమంతురావు

## శివ, తేజలకు ప్రశంసా పత్రం అందజేత

వెంగళరావునగర్, అక్టోబర్ 10: ధైర్య సాహసాలు ప్రదర్శించి దొంగను పట్టుకున్న ఇద్దరు యువకులకు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ నెల 8న అమీర్‌పేట సారథి స్టూడియో దగ్గర రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యువతి మెడలో నుంచి బంగారు చైన్ తెంచుకొని పారిపోతున్న తమిళనాడుకు చెందిన నితిన్ (బేబి మూవీ నటుడు)ను శివ, తేజ వెంబడించి పట్టుకుని మధురానగర్ పోలీసులకు అప్పగించారు. కళ్లెదుట నేరం జరుగుతుంటే.. బాధ్యతగల పౌరులుగా స్పందించిన తీరు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ హనుమంతురావు, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కత్తితో దాడి.. వ్యక్తి మృతి

చార్మినార్, అక్టోబర్ 10: మహిళ విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన ఘర్షణ ఓ వ్యక్తి హత్యకు దారి తీసింది. ఈ ఘటన ఫలక్‌నూమ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వట్టేపల్లి ఫాతిమానగర్‌కు చెందిన సిద్దిఖీ (22), సాజిద్ (38) మధ్య గత మూడేళ్లుగా ఓ మహిళ విషయంలో గొడవ జరుగుతున్నది. బుధవారం అర్ధరాత్రి సాజిద్ వట్టేపల్లిలోని అంజాదుల్లా కాలనీలో ఉన్నట్టు సిద్దిఖీ తెలుసుకున్నాడు. అక్కడికి వెళ్లిన అతడు సాజిద్‌తో గొడవ పడ్డాడు. మాటల యుద్ధం ఘర్షణగా మారింది. సిద్దిఖీ తన వద్దనున్న కత్తితో సాజిద్‌పై దాడి చేయడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. గాయపడిన సాజిద్‌ను ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ప్లాట్ విక్రయం పేరిట మోసం

**రూ.90 లక్షలు వసూలు చేసి..**
**రిజిస్ట్రేషన్ చేయని సాయిసూర్య డెవలపర్స్**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.. కేసు నమోదు**

వెంగళరావునగర్, అక్టోబర్ 10: ప్లాట్ విక్రయించారు.. రూ.90 లక్షలు తీసుకున్నారు.. రిజిస్ట్రేషన్ చేసే విషయంలో నాలుగేండ్లుగా ఇబ్బంది పెడుతున్న సాయి సూర్య డెవలపర్స్‌పై ఓ బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం... కొల్లూరులోని రిగ్వేద వెంచర్స్, సంగారెడ్డి జిల్లా, కంది గ్రామంలోని లేక్ వ్యూ పార్క్ వెంచర్స్ పేరుతో సాయి సూర్య డెవలపర్స్ ఈ వెంచర్లను డెవలప్ చేశారు. ఈ సంస్థకు సంబంధించిన కార్యాలయాన్ని వెంగళరావునగర్‌లో ఏర్పాటు చేశారు. వనస్థలిపురం నివాసి టి.లక్ష్మాజీ సౌదీ అరేబియాలో పని చేస్తున్నారు. సాయి సూర్య డెవలపర్స్ సంస్థ ప్రకటనలు చూసి.. కొల్లూరులోని రిగ్వేదలో ప్లాట్ నంబర్ 48 కొనుగోలు చేశాడు. ఈ ప్లాట్‌కు సంబంధించి రూ.90 లక్షలు కూడా చెల్లించాడు. ప్లాట్ రిజిస్ట్రేషన్ విషయానికి రాగా.. ధరణి వెబ్‌సైట్‌లో సమస్య ఉన్నది.. కంది గ్రామంలోని లేక్ వ్యూ పార్క్ వెంచర్‌లో ఉన్న ప్లాట్ నంబర్ 211 ఇస్తామని సంస్థ యజమాని సతీష్‌చంద్ర గుప్తా కంచర్ల చెప్పాడు. అక్కడ కూడా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయలేదు. రూ.90 లక్షలు తీసుకుని నాలుగేండ్లు గడుస్తున్నా.. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయక పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# నక్సలైట్ల పేరుతో రూ.5 కోట్లకు స్కెచ్

# నలుగురు నిందితుల అరెస్టు

చార్మినార్, అక్టోబర్ 10: అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ కాంట్రాక్టర్‌ను బెదిరించిన ముఠా సభ్యులను గురువారం తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తాండూరు ప్రాంతానికి చెందిన ప్రసాద్ సాలొంక అలియాస్ ప్రదీప్ (36) 20 ఏండ్ల కిందట కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చి ఈసీఐఎల్ ప్రాంతంలో ఉంటున్నాడు. ప్రదీప్ 2010-12 మధ్య కాలంలో ఓ రైల్వే కాంట్రాక్టర్ వద్ద కొంతకాలం ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేసి మానేశాడు. ఆ తర్వాత రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గుప్త నిధుల పేరుతో అనేక మందిని మోసం చేశాడు. దీంతో అతడిపై పోలీసుల నిఘా పెరగడంతో తన ప్లాన్‌ను మార్చుకున్నాడు. తాను గతంలో పనిచేసిన రైల్వే కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ. ఐదు కోట్లు వసూలు చేసేందుకు స్కెచ్ వేశాడు. ఇందుకు తనకు పరిచయస్తులైన రవి నాయక్ అలియాస్ కవి (28), మందుగుల సత్తయ్య (37), కమ్మరి శేషప్ప అలియాస్ రాజు (37)ను కలిసి తన ప్లాన్ గురించి వివరించాడు. వచ్చిన సొమ్ములో నుంచి పెద్ద మొత్తంలో ఇస్తానని చెప్పడంతో.. వారంతా ప్రదీప్‌కు సహకరించారు. నలుగురు నిందితులు కలిసి వేర్వేరు పేర్లతో సిమ్ కార్డులను సమకూర్చుకున్నారు. ఆ నంబర్ల ద్వారా రైల్వే కాంట్రాక్టర్‌కు వాట్సాప్ కాల్స్ చేసి మాట్లాడారు. తాము నక్సలైట్ గ్రూపు సభ్యులమంటూ పరిచయం చేసుకున్నారు. మీ గురించి మాకు పూర్తిగా తెలుసు.. మేము కోరినంత డబ్బు ఇవ్వాలి.. అంటూ బెదిరించారు. పలుమార్లు ఫోన్‌కాల్ చేస్తూ రూ. ఐదు కోట్లు ఇవ్వాలని, లేదంటూ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆందోళన చెందిన కాంట్రాక్టర్.. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులపై నిఘా పెట్టిన తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్, ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తొలుత ప్రదీప్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారంతో మరో ముగ్గురు నిందితులను సైతం అరెస్టు చేశామని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు అప్పగించారు.

## కుంటలో పడి వృద్ధుడి మృతి

శామీర్‌పేట, అక్టోబర్ 10 : కుంటలో పడి వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా తొర్రూరు మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన రంగు సోమయ్య(65) శామీర్‌పేటలో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అతడు వాచ్‌మన్‌గా పని చేస్తున్న స్థలానికి వెనుక ఉన్న కుంటలో నుంచి బతుకమ్మ పండుగ కోసం కమలం పుష్పాలను తీసుకువచ్చేందుకు వెళ్లాడు. అయితే, ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి, ఈత రాకపోవడంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.



బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చెత్త ఆటోలతో నిరసన

## బడంగ్‌పేటలో చెత్త పంచాయితీ

**చెత్త ఆటోలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన**

బడంగ్‌పేట, అక్టోబర్ 10: బడంగ్‌పేటలో చెత్త పంచాయితీ చిలికి చిలికి గాలివానగా మారింది. చెత్త ఎక్కడ వేయాలో తెలియక.. చెత్త ఆటోలను మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పార్కింగ్ చేసి నిరసన చేపట్టారు. చెత్త ఆటో రిక్షా యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మూడు రోజులుగా పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. చెత్త సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. చెత్త ఆటోల నిర్వాహకులు అధికారులకు, మేయర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అయినా, సమస్య పరిష్కారం కాలేదంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుర్మల్‌గూడలో చెత్త డంప్ చేసేందుకు వెళితే అక్కడి స్థానికులు వేయనీయడం లేదని చెబుతున్నారు. అదేవిధంగా.. ఉప్పల్‌లో కూడా చెత్త వేయనివ్వడం లేదని తెలిపారు. జవహర్ నగర్‌లో కూడా వేయనివ్వడం లేదంటే.. మరి ఇంటింటికీ తిరిగి సేకరించిన చెత్తను ఎక్కడ వేయాలని ప్రశ్నిస్తూ.. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆటోలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. 65 చెత్త రిక్షాలను మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉంచి నిరసన తెలిపారు. చెత్త వేయడానికి డంపింగ్ యార్డు ఉన్నా.. స్థానికులు అడ్డుకోవడంతో సమస్య జటిలమైంది. పాలక వర్గ సభ్యులకు మాత్రం చెత్త సమస్యను పరిష్కరించాలన్న జాస లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు పట్ల కాలనీ వాసులు సైతం మండి పడుతున్నారు. కుర్మల్‌గూడలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో చెత్త వేయనీయమంటే ఎలా అని కమిషనర్ రఘుకుమార్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుర్మల్‌గూడలోనే చెత్త వేయిస్తామని ఆయన తెలిపారు. మరోసారి కుర్మల్‌గూడ వాసులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు.

## రూ.6 కోట్ల ఆభరణాలు మాయం

**శ్రీకృష్ణా జ్యువెల్లర్స్ కేసు.. సీసీఎస్‌కు బదిలీ**

బంజారాహిల్స్, అక్టోబర్ 10: బంజారాహిల్స్‌లోని శ్రీ కృష్ణా జ్యువెల్లర్స్ సంస్థలో సుమారు రూ.6 కోట్ల విలువైన ఆభరణాలు మాయమైన కేసును సీసీఎస్‌కు బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని శ్రీకృష్ణా జ్యువెల్లర్స్‌లో ఇటీవల నిర్వహించిన ఆడిట్‌లో సుమారు రూ.6కోట్ల విలువైన ఆభరణాలు మాయమైనట్టు తేలింది. కస్టమర్లకు డెలివరీ చేస్తున్నట్లు నమ్మించి, సదరు ఆభరణాలను కొంతమంది ఉద్యోగులు మాయం చేసి ఉండవచ్చంటూ సంస్థ మేనేజర్ కె.విజయ్ కుమార్ గతనెల 29న బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంస్థలో పని చేస్తున్న బబ్బూరి శ్రీకాంత్, ఉదయ్‌కుమార్ చెట్టి, చింటూ, సత్య, అజయ్, టింకు, చంద్ర తదితరులపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు విచారణ చేపట్టగా.. సంస్థలో పనిచేస్తున్న మరో మేనేజర్ సుకేతు షా పాత్ర ఈ వ్యవహారంలోఉన్నట్టు తేలింది. ఈ కేసును రెండు రోజుల కిందట సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఇదిలా ఉండగా.. సుమారు రూ.6 కోట్ల మోసం కేసులో పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సుకేతు షా తన ఇంట్లో నుంచి అదృశ్యమయ్యాడు. యాజమాన్యం వేధింపుల కారణంగానే తాను ఇంట్లోంచి వెళ్లిపోతున్నానంటూ వీడియో సందేశం భార్యకు పంపించాడు. దీంతో తన భర్త ఆచూకీ కనిపెట్టాలని కోరుతూ ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోట్లాది రూపాయల మోసం వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీ కృష్ణా జ్యువెల్లర్స్ మేనేజర్ అకస్మాత్తుగా అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది.

## రాతి గుట్ట కబ్జాకు యత్నం

**ప్రభుత్వం స్పందించి కాపాడుకోవాలి**
**లేని పక్షంలో జీవసమాధికి వెనుకాడను**
**జడ్చర్ల నివాసి, మాజీ కాంట్రాక్టర్ ప్రకాశ్ రావు**



ఖైరతాబాద్, అక్టోబర్ 10: కబ్జాదారులు ఏ ఒక్క స్థలాన్ని కూడా విడిచిపెట్టడం లేదని, చివరకు రాతి గుట్టలను సైతం కబ్జాకు యత్నించారని మాజీ కాంట్రాక్టర్ పి.ప్రకాశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని సర్వే నం. 278లో సుమారు 7 ఎకరాల 9 గుంటల్లో ప్రభుత్వానికి సంబంధించిన రాతి గుట్ట (చౌడమ్మ గుట్ట) ఉన్నదన్నారు. 2009లో కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలతో వచ్చి, ఆ స్థలానికి తామే యజమానులమంటూ చెప్పారని, ఈ గుట్టను రక్షించాలన్న ఉద్దేశంతో తాను వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నట్టు తెలిపారు. జిల్లా రెవెన్యూ, సర్వే, సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సైతం సర్వే నిర్వహించి.. ఈ గుట్ట ప్రాంతం పూర్తిగా ప్రభుత్వానిదేనని తేల్చారన్నారు. గుట్టను కాపాడాలన్న ఉద్దేశంతో తాను హైకోర్టులో పిటిషన్ వేశానని, అధికారుల సర్వేను పరిగణంలోకి తీసుకున్న హైకోర్టు.. ఈ ఏడాది జూన్ 25న కబ్జాదారులు తాను వేసిన పిటిషన్‌ను సవాల్ చేస్తూ దొంగ పత్రాలతో వారు వేసిన పిటిషన్‌ను సైతం కొట్టివేసినట్టు తెలిపారు. దీంతో వారు సుప్రీం కోర్టుకు వెళ్లినా.. ఆ కేసును సైతం కొట్టివేశారని తెలిపారు. సుమారు 15 ఏండ్లుగా ఈ గుట్టను కాపాడేందుకు తాను సొంత డబ్బు, ఆస్తులను తాకట్టు పెట్టి న్యాయ పోరాటం చేశానన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాను గౌరవిస్తున్నానని తెలిపారు. అలాగే, ప్రభుత్వం కూడా స్పందించి ఈ గుట్టను కాపాడుకునే ప్రయత్నం చేయాలని, అలా చేయడం లేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఈ భూమిని కాపాడుకోవాలని, లేని పక్షంలో తాను ఇదే స్థలంలో జీవసమాధికి వెనుకాడనని స్పష్టం చేశారు.

## ఆబ్కారీ దాడులు.. ముగ్గురి అరెస్టు



సిటీబ్యూరో, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్టీఎఫ్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 2.310 కిలోల గంజాయి, మూడు మోటర్ సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం.. జియాగూడకు చెందిన రాజు, వికాస్ జాదవ్, విఠల్, ధూల్‌పేటకు చెందిన రవికురీల్, యశ్వపాల్‌సింగ్, రేఖాదేవి కలిసి పురానాపూల్, ధూల్‌పేట, జియాగూడ, జుమ్మెరాత్‌బజార్ తదితర ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ బృందం గురువారం ఆయా ప్రాంతాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లో జియాగూడకు చెందిన రాజు, వికాస్ జాదవ్, విఠల్‌ను అరెస్టు చేశారు. మిగిలిన వారు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి 2.310 కిలోల గంజాయి, మూడు ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు మధుబాబు, గోపాల్, ఎస్ఐలు సైదులు, మధు, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, రాకేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌ను వేధించిన..

హయత్‌నగర్, అక్టోబర్ 10: మైనర్‌ను వేధించిన కేసులో అరెస్టయిన నిందితుడిని హయత్‌నగర్ పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు. బంజారాకాలనీకి చెందిన సంతోష్(20) ఆటోడ్రైవర్. కొద్ది రోజులుగా ఇంటి పక్కనే ఉన్న ఓ బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి కూడా చేసుకుంటానని వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.


**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **Mrs. Neeta Kumari Kavipurapu** D/o. Mr. Hiralal Jain is the sole and absolute owner and possessor of all that the **Flat No. 14B2** on 14th Floor, Block No.B with a total plinth area of 1800 Sft., (Plinth area of 1500 Sft., & common area 300 Sft together with two car parking slots) along with an undivided share of 65.0 Sq.yards in **"Aparna Sarovar"** situated in Survey Nos.12/1 and 13 of Kancha Gachibowli Village, Serilingampally Mandal under GHMC Serilingampally Circle, Ranga Reddy District, and bounded by North: Open to Sky, South: Open to Sky, East: Corridor & Open to Sky and West: Open to Sky.

She has misplaced/lost the below mentioned original documents pertaining to the above property. In spite of her best efforts, could not locate the whereabouts of the said documents. Therefore, all hereby informed not to deal or carry out any kinds of transaction in respect of the said property with anyone on the basis of the said lost documents. Except my client, no one has any right, title, interest whatsoever in the said property.

If any person/s entering into any transactions including sale, mortgage, etc., with any person/s, they are doing so, at their own risk and consequences and my client is not responsible for the same in any manner whatsoever.

**Lost / Misplaced Documents:**

1. Registered Release Deed No.20770/2019 dated 09.10.2019 executed by Mr. Gautam Nag Kavipurapu in favour of Mrs. Neeta Kumari Kavipurapu.
2. Registered Sale Deed No. 2821/2013 dated 04.02.2013 executed by Dr. Vidya Sagar Nootheti S/o. Mr. N.C. Venkat Raman & others in favour of **Mrs. Neeta Kumari Kavipurapu and Mr. Gautam Nag Kavipurapu.**
3. Registered Sale Deed No.6844/2009 dated 18.12.2009 executed by M/s. Aparna Infra Housing Pvt. Ltd., in favour of **Mrs. Vidyavani** W/o. Mr. Sagar V Nootheti.

**(All documents registered before RO Ranga Reddy)**

**K. RAJA GOPAL REDDY,**
**& Associate Advocates.**
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park
Hyderaguda, Hyderabad -29. 040-23210728, 9866313940



**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**కేరళ మహం మాంత్రికుడు**

★కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

**INSURANCE**

★Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826. NT-338861

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక సమంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

**PLOT FOR SALE**

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా|| గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజ్, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★దసరా స్పెషల్ ఆఫర్... శ్రీశైలం మెయిన్ రోడ్‌లో కందుకూర్ టౌన్‌లో HMDA ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ, పోచారం దగ్గర HMDA ఓపెన్ ప్లాట్లు, ఆలేరు మెయిన్ రోడ్‌లో వీకెండ్ హోమ్స్ ప్లాట్లు కలవు. 7095344396. NT-335076

**PLOT FOR SALE**

★దసరా స్పెషల్ ఆఫర్ : హై రిటర్న్స్ ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ Free రిసార్ట్‌తో సాగర్ హైవే, RRRకి దగ్గరలో అమ్మకం. ప్లాట్ కొన్నవారికి దసరా గిఫ్ట్: 10 గ్రాముల గోల్డ్ లేదా దుబాయ్ ట్రిప్ లేదా స్పెషల్ డిస్కౌంట్. ప్రాజెక్ట్ డైరెక్టర్: 9704735970. NT-331784

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, అల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

**FLAT FOR SALE**

★Sai Teja Challa Elite, Thukkuguda E, W, N/F 2&3 BHK (1150 & 1895 S.Ft.) 8008747444 / 9010047444 Dussehra Festival Offer No GST & Ready to Move. NT-334830

**WANTED**

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331785-All

**CHANGE OF NAME**

★I, BOYA SRINVAS, S/o. Boya Mallanna, R/o. H.No. 13-1-40, Bubbuguda, Motinagar, Balanagar, Medchal-Malkajgiri Dist., TS-500 018. I declare that My Mother Name was wrongly mentioned in My S.S.C. Memo as BOYA AMRUT AMMA, that My Mother correct Name is BOYA AMARAMMA. NT-334828

**CHANGE OF NAME**

★I, ANJU KUMARI OLA, W/o. Nagar Mal Khedar, D/o. Rohitaswakumar Ola, R/o. H.No. 238, Doyens Township, Serilingampally Mandal, Cybarabad, Ranga Reddy District-500 019, Telangana, India. My Marriage was performed with NAGAR MAL KHEDAR on 16-02-2010, from the Date of My Marriage, My Name was Changed to as ANJU OLLA KHEDAR. NT-338905

★I, DASU SWETHA, D/o. Dasu Gopal, R/o. H.No. 12-2-806/1, Rethibowli, Mehdipatnam, Asif Nagar, Humayunnagar, Hyderabad-500 028, have Changed My Name as MADIHA JABEEN because I am adopting Islamic Name and resolve to be true Muslim all though My remaining life. NT-338793

★I, BASIL JOSEPH FERRAO, S/o. Joseph Peter Ferrao, R/o. 22/3, Block-A, Madhu Park Ridge, Hashim Nagar, Bandlaguda, Hyderabad-500 031 have Changed My Name to BASIL FERRAO for all purposes. NT-12138

**LOST**

★I, SRINIVAS NETHIKAAR VITTALJI, S/o. Sri N.K.Vittalji, R/o. Plot No. 16, Shaili Garden, Yapral, TS-87. Lost My Passport bearing No: E8786335 while shifting from Old House to New House, Yapral. So, if anyone found, pls. Contact @ 9177081542. NT-334828

★I, Smt. C USHA, W/o. Mr. C Krishna Rao Yadav, Age: 64y. I have Lost My Original Registered Sale Deed Doc.No. 1681/2008, Dt: 26/06/2008. If any found, Ph: 9440048492. NT-338905

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది:**21-అక్టోబర్- 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | రుణ A/c నం. | వినియోగదారు పేరు | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | మోతినగర్, హైదరాబాద్ | xxxxxxxxxxx3921 | తుమ్మలమ దేశాయి విష్ణు వర్ధన్ రెడ్డి | 156758 | 06- సెప్టెంబర్ -24 | 40.6 | 39.8 |
| 2 | చేవెళ్ళ | xxxxxxxxxxx4340 | కర్రె యాదయ్య | 153813.7 | 24- సెప్టెంబర్ -24 | 40.7 | 37 |
| 3 | నాచారం HYD TG | xxxxxxxxxxx8349 | రమేష్ గడ్డం | 57814 | 07- జూన్ -24 | 15.4 | 15 |
| 4 | మియాపూర్, హైదరాబాద్ | xxxxxxxxxxx7667 | బెస్త శివ కుమార్ | 202634 | 24- సెప్టెంబర్ -24 | 50.3 | 49.2 |
| 5 | శేరిలింగంపల్లి | xxxxxxxxxxx0912 | పెరం శివ కృష్ణ | 1228839 | 30- జూలై -24 | 314.2 | 300.4 |
| 6 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | xxxxxxxxxxx9084 | గంగిరెడ్డి పరమ రెడ్డి | 110030 | 24- సెప్టెంబర్ -24 | 28.3 | 27.3 |
| 7 | నాచారం HYD TG | xxxxxxxxxxx7278 | కలకొండ కిశోర్ | 36659.69 | 26- ఆగస్టు -24 | 9.4 | 9.2 |
| 8 | కుత్బుల్లాపూర్, హైదరాబాద్ | xxxxxxxxxxx9629 | చల్ల వెంకటేశ్ | 149556 | 24- సెప్టెంబర్ -24 | 37 | 35.2 |
| 9 | శేరిలింగంపల్లి | xxxxxxxxxxx6551 | కె సౌజన్య | 134490 | 06- సెప్టెంబర్ -24 | 31.7 | 31 |
| 10 | హైదర్‌నగర్ HYD TG | xxxxxxxxxxx1806 | ఐలెని రాకేష్ రెడ్డి | 110902 | 07- జూన్ -24 | 31.7 | 30.1 |
| 11 | తిరుమలగిరి | xxxxxxxxxxx8264 | మహమ్మద్ షాహిద్ | 185196.8 | 24- సెప్టెంబర్ -24 | 79.34 | 77.49 |
| 12 | చేవెళ్ళ | xxxxxxxxxxx8946 | కర్రె యాదయ్య | 160124 | 04- ఆగస్టు -24 | 33.2 | 29.7 |
| 13 | గచ్చిబౌలి | xxxxxxxxxxx5784 | సింగకొల్లి నాగ సాయికృష్ణ | 1423278 | 24- సెప్టెంబర్ -24 | 416.8 | 319.3 |
| 14 | చంపాపేట్ | xxxxxxxxxxx4767 | ఇబ్రాహిం హాశం | 633701.5 | 26- ఆగస్టు -24 | 137.1 | 134.1 |
| 15 | చేవెళ్ళ | xxxxxxxxxxx6001 | జలాల్ మంజుల | 88385.74 | 24- సెప్టెంబర్ -24 | 21.1 | 19 |
| 16 | తార్నాక | xxxxxxxxxxx6973 | దీపా పవార్ మామిడి | 368078.1 | 24- సెప్టెంబర్ -24 | 78.6 | 76.3 |
| 17 | పటాన్‌చెరు | xxxxxxxxxxx9368 | వన్యల శ్రీధర్ | 240335.2 | 24- సెప్టెంబర్ -24 | 56.8 | 55.1 |
| 18 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | xxxxxxxxxxx0874 | శివ బండి | 186560.7 | 24- సెప్టెంబర్ -24 | 40.7 | 39.8 |
| 19 | ఘట్‌కేసర్ HYD TG | xxxxxxxxxxx7502 | కోమటి నగేష్ | 146455.7 | 24- సెప్టెంబర్ -24 | 31.5 | 29.9 |
| 20 | పటాన్‌చెరు | xxxxxxxxxxx3881 | తెలుగు శ్రీను | 84012 | 24- సెప్టెంబర్ -24 | 22.1 | 21.6 |
| 21 | శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ | xxxxxxxxxxx9074 | నారపొంగు అజయ్ | 77190.59 | 24- సెప్టెంబర్ -24 | 17.4 | 16.2 |
| 22 | పటాన్‌చెరు | xxxxxxxxxxx6704 | రాథోడ్ సునితా బాయ్ | 62544.95 | 24- సెప్టెంబర్ -24 | 20.2 | 19 |
| 23 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | xxxxxxxxxxx3298 | గోదం రాహుల్ | 41116 | 04- మే -24 | 11.4 | 10.4 |
| 24 | L.B. నగర్, హైదరాబాద్ | xxxxxxxxxxx2447 | చిత్రప్రగడ వెంకట రామ్ రాజ్ కుమార్ | 40443 | 24- సెప్టెంబర్ -24 | 11.8 | 11.6 |
| 25 | ఘట్‌కేసర్ HYD TG | xxxxxxxxxxx4767 | బద్దాయిపుడి మాదవి | 60994 | 24- సెప్టెంబర్ -24 | 15 | 14 |
| 26 | DR AS రావు నరగ్, హైదరాబాద్ | xxxxxxxxxxx6477 | ప్రకాశ్ లిమ్మ | 34447 | 26- ఆగస్టు -24 | 11.8 | 11 |
| 27 | L.B. నగర్, హైదరాబాద్ | xxxxxxxxxxx4441 | చిత్రప్రగడ వెంకట రామ్ రాజ్ కుమార్ | 80026 | 24- సెప్టెంబర్ -24 | 20.2 | 19.7 |
| 28 | రోడ్ నం.12, బంజారాహిల్, HYD | xxxxxxxxxxx9809 | సలుబాయి భికన్ అనుసె | 89269 | 24- సెప్టెంబర్ -24 | 26.14 | 22.45 |
| 29 | మణికొండ TG | xxxxxxxxxxx2184 | ఆశిక్ ఇలాహి | 260560 | 01- ఫిబ్రవరి -24 | 66.7 | 62.9 |
| 30 | చేవెళ్ళ | xxxxxxxxxxx7354 | కుమ్మరి విఠలయ్య | 102430 | 26- ఆగస్టు -24 | 25.8 | 22 |
| 31 | నల్లకుంట, హైదరాబాద్ | xxxxxxxxxxx5685 | సంఘం పూజా | 120010 | 04- మే -24 | 30.1 | 28.9 |
| 32 | అంబర్‌పేట్, హైదరాబాద్ | xxxxxxxxxxx9028 | తోకల సందీప్ గౌడ్ | 788955 | 07- జూన్ -24 | 237.5 | 208.5 |
| 33 | కొంపల్లి క్రాస్ HYD TG | xxxxxxxxxxx5755 | మోదుగు గోపాల్ | 97059 | 30- జూలై -24 | 25.1 | 23.7 |
| 34 | కొంపల్లి | xxxxxxxxxxx2632 | దండు మురళి రాజు | 81986 | 30- జూలై -24 | 21.2 | 20.7 |
| 35 | కొండాపూర్ HYD TG | xxxxxxxxxxx3046 | ముదావత్ నాగార్జున నాయక్ | 31269 | 26- ఆగస్టు -24 | 11 | 7.8 |
| 36 | నిజాంపేట్ HYD TG | xxxxxxxxxxx2582 | మంద బాలకృష్ణ | 68410 | 26- ఆగస్టు -24 | 17.1 | 16.7 |
| 37 | నిజాంపేట్ HYD TG | xxxxxxxxxxx1122 | చల్ల హరి బాబు | 67578 | 24- సెప్టెంబర్ -24 | 16.1 | 15.8 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య (సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**